క్లుప్తంగా

బీఆర్ఎస్ హామీలను నమ్మొద్దు



తోపుచర్లలో మాట్లాడుతున్న ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, చిత్రంలో బీఎల్ఆర్

మాడుగులపల్లి, వేములపల్లి : బీఆర్ఎస్ హామీలను నమ్మి ప్రజలు మోసపోవద్దని నల్లగొండ ఎంపీ, కాంగ్రెస్ స్టార్ క్యాంపెయినర్ నల్లమాద ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. మండలంలోని పాములపాడు, చిరుమర్తి, ఆగామోత్కూర్, బొమ్మకల్, గురప్పగూడెం, సీత్యాతండా, తోపుచర్ల, గంద్రవానిగూడెం, కుక్కడం, వేములపల్లి మండలంలోని అన్నపరెడ్డిగూడెం, వేములపల్లి, శెట్టిపాలెం, మొల్కపట్నం, రావులపెంట, బుగ్గబావిగూడెం గ్రామాల్లో శనివారం డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్‌తో కలిసి మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బత్తుల లక్ష్మారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తోపుచర్లలో ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి లక్ష్మారెడ్డికి మద్దతుగా ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి లక్ష్మారెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు వినోద్, సర్పంచులు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్‌సీసీ డే

మిర్యాలగూడ అర్బన్ : ఎన్‌సీసీ డే వేడుకలను పట్టణంలోని కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నేషనల్ కేడెట్స్‌కు సీనియర్ అండర్ ఆఫీసర్, జూనియర్ అండర్ ఆఫీసర్ ర్యాంకులను కేటాయించారు. అనంతరం కేక్ కట్‌చేసి స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ కో ఆర్డినేటర్ టి.వెంకటరమణ, రామిరెడ్డి తదితరులున్నారు.

ప్రజల గొంతుకనవుతా..

మిర్యాలగూడ జిల్లాను సాధిస్తా
అసెంబ్లీలో ముందు వరుసలో కూర్చుని ప్రజా సమస్యలను ప్రస్తావిస్తా
ప్రత్యర్థులు డబ్బును నమ్ముకున్నారు.. నేను ప్రజలను నమ్ముకున్నా
నా హయాంలోనే అభివృద్ధి జరిగింది
రైతుల బాగు కోసం మరో పోరాటానికి సిద్ధం
మిర్యాలగూడ సీపీఎం అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి



'పోరాటాల గడ్డగా నిలిచిన మిర్యాలగూడలో ఎర్రజెండా ఎగరడం ఖాయం. ప్రజలంతా నన్ను గెలిపించేందుకు సిద్ధమయ్యారు. నేను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో నియోజకవర్గం అభివృద్ధి జరిగింది. ప్రజల గొంతుకనై అసెంబ్లీ వేదికగా ప్రజా సమస్యలపై పోరాడుతా. మిర్యాలగూడ ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన జిల్లా ఏర్పాటు కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి సాధిస్తా' నని సీపీఎం మిర్యాలగూడ అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి తెలిపారు. శనివారం ఆయన 'సాక్షి'తో మాట్లాడారు. వివరాలు ఆయన మాటల్లోనే.. – మిర్యాలగూడ

మిర్యాలగూడ పట్టణంతోపాటు అన్ని మండలాల్లో ప్రచారానికి వెళ్లిన సందర్భంలో మహిళలు, యువకులు పెద్ద ఎత్తున స్వాగతం పలుకుతున్నారు. వందలాది మంది మా వెంట ప్రచారంలో పాల్గొంటూ అన్నా మేమున్నాం అంటూ ధైర్యం ఇస్తున్నారు. నువ్వు గెలిచి అసెంబ్లీకి వెళ్తే మా సమస్యలు పరిష్కారమవుతాయని చెబుతున్నారు. ప్రజల ఆదరణ చూస్తుంటే నా గెలుపు దాదాపు ఖాయమైందని అనిపిస్తోంది.

మూడు పర్యాయాలు ఎంతో అభివృద్ధి చేశా..

నేను మిర్యాలగూడ నుంచి 1994, 2004, 2009 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పనిచేశాను. నియోజకవర్గం మొత్తం సాగర్ ఆయకట్టు కింద ఉండడం వల్ల ప్రతి ఎకరాకు నీరు అందేలా చర్యలు తీసుకున్నా. అనేక లిఫ్ట్ ఇరిగేషన్లు మంజూరు చేయించాను. ఆలగడప, భీమవరం బ్రిడ్జిలను నిర్మించాను. దామరచర్ల నుంచి మఠంపల్లి వరకు రోడ్డు మూసీ, వేములూరు వాగుల మీద బ్రిడ్జిలు నా హయాంలోనే నిర్మించాను. అడవిదేవులపల్లిలో లిఫ్ట్ ఇరిగేషన్లు మంజూరు చేయించాను. మిర్యాలగూడ పట్టణంలో ట్రాఫిక్ సమస్య నివారించేందుకు హనుమాన్‌పేట వద్ద ఫ్లెఓవర్ బ్రిడ్జి నిర్మించాను. ఎన్ఎస్పీ క్యాంపులో సుందరయ్య పార్క్, చైతన్యనగర్ బోటింగ్ పార్క్ ఏర్పాటు చేయించాను. కార్మికుల కోసం ఈఎస్ఐ ఆసుపత్రిని మంజూరు చేయించాను. ఏరియా ఆసుపత్రిని వంద పడకలుగా మార్చాను. మినీ రవీంద్రభారతి, ఇండోర్ స్టేడియం, జిల్లాలోనే అతిపెద్ద గ్రంథాలయం నా హయాంలో నిర్మించినవే. పట్టణ నడిబొడ్డున రైతుబజార్ నిర్మించాను, కేఎన్ఎం డిగ్రీ కళాశాలను ప్రభుత్వ పరం చేసేందుకు కృషి చేశాను. సీఎం రిలీఫ్ ఫండ్ అందించడంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే మిర్యాలగూడ నియోజకవర్గం రెండవ స్థానంలో ఉంది.

వాళ్లు డబ్బును నమ్ముకున్నారు..

మిర్యాలగూడ నుంచి పోటీ చేస్తున్న బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు డబ్బులను నమ్ముకుంటే.. నేను ప్రజలను నమ్ముకున్నాను. వాళ్లలో ఎవరు గెలిచినా అసెంబ్లీలో చివరి బెంచీలో కూర్చుంటారు. ప్రజా సమస్యలపై వారికి అవగాహన లేదు. అదే నన్ను గెలిపిస్తే ముందు బెంచీలో కూర్చొని ప్రజా సమస్యలపై నిరంతరం మాట్లాడేందుకు అవకాశం ఉంటుంది. ఈ విషయంపై నియోజకవర్గంలో ఇప్పటికే చర్చ మొదలైంది.

అసెంబ్లీ వేదికగా సమస్యలపై పోరాడుతా..

ఈ ఎన్నికల్లో నేను గెలిచిన వెంటనే మిర్యాలగూడ జిల్లా ఏర్పాటు కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తా. అసెంబ్లీ వేదికగా, బయట కూడా పోరాడుతా. సాగు, తాగునీటి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా. అడవిదేవులపల్లి, దామరచర్ల మండలాల్లో పంటలు ఎండిపోకుండా లిఫ్టులు మంజూరు చేయిస్తా. మిర్యాలగూడ పట్టణంలో రోడ్ల విస్తరణ చేపట్టి ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతా. థర్మల్ పవర్‌ప్లాంట్‌లో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా కృషి చేస్తా. నిరుద్యోగులు పోటీ పరీక్షల కోసం శిక్షణ అందిస్తా. ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా చూస్తాను. ఆపదలో ఉన్న వారికి ఏ సమయంలోనైనా అండగా నిలబడతా. సాగర్ ఆయకట్టు రైతులు ప్రస్తుతం సాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. వారి కోసం మరో పోరా టానికి సిద్ధంగా ఉన్నా. ఎడమకాల్వపై ఉన్న లిఫ్టుల సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వాన్ని నిలదీస్తా. ప్రభుత్వ ఉద్యోగుల తరుపున అసెంబ్లీలో గొంతెత్తుతా. ఆరుగాలం కష్టించి పండించిన పంటకు కనీస మద్దతు ధర చట్టం, కేరళ తరహాలో బోనస్ ఇచ్చే విధంగా ప్రభుత్వంపై పోరాడుతా.

ఆరు గ్యారంటీలు అమలు చేస్తాం

● సాగర్ కాంగ్రెస్ అభ్యర్థి జైవీర్‌రెడ్డి



తిరుమలగిరి : యల్లాపురంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి జైవీర్‌రెడ్డి

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన శనివారం మండలంలోని జానారెడ్డికాలనీ, తెట్టకుంట, యల్లాపురంతండా, యల్లాపురం, సుంకిశాల, కొంపల్లి, బోయగూడెం, రాజవరం, గర్కనట్‌తండా, కిచ్యతండా, తునికినూతల గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు .ఈ సందర్భంగా జైవీర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల హామీలను విస్మరించిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో ఓటు ద్వారా బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణా నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్, ఆయా గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సొరంగం పనులు కాంగ్రెస్ వస్తేనే పూర్తి

నాగార్జునసాగర్ : శ్రీశైలం ఎడమగట్టు కాల్వ సొరంగ మార్గం పనులు పూర్తి కావాలంటే కాంగ్రెస్‌తోనే సాధ్యమని మాజీ మంత్రి జానారెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర మలిదశ ఉద్యమకారుడు ఎన్ఆర్ఐ గడ్డంపల్లి రవీందర్‌రెడ్డి ఆయన అనుచరులతో బీఆర్ఎస్ పార్టీని వీడి జానారెడ్డి సమక్షంలో శనివారం కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా రెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో జానారెడ్డి మాట్లాడారు. సొరంగ మార్గం పూర్తయితే గ్రావిటీ ద్వారా నల్లగొండకు కృష్ణ జలాలు వస్తాయన్నారు. రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి స్వార్థంతో ఉద్యమకారులను ఎదగకుండా ఇబ్బందులకు గురిచేసి పార్టీని వీడి పారిపోయేలా చేశాడని ఆగ్రహం వ్యక్తం చేశాడు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో తేరా నర్సింహారెడ్డి, జగన్‌లాల్‌నాయక్, గాలిసైదిరెడ్డి, పులిమాల కృష్ణారావు, చేపూరి వెంకటాచారి, ఉమమహేశ్వరి, రాజయ్య ఈ కార్యక్రమంలో జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ లింగారెడ్డి, శంకర్‌నాయక్, గడ్డంపల్లి వినయ్‌రెడ్డిలు ఉన్నారు.

గుర్రంపోడు : కాంగ్రెస్‌తోనే పేద ప్రజలకు మేలు జరుగుతుందని మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి అన్నారు. శనివారం రాత్రి గుర్రంపోడు, కొప్పోలు గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభల్లో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సర్వయ్య, మాజీ ఎంపీపీ మాధవి, మాజీ జెడ్పీటీసీ రవికుమార్, అమరేందర్, రాధాకృష్ణపంతులు, పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిక

పెద్దవూర : మండల కేంద్రానికి చెందిన బీసీ సంఘం జిల్లా అధికార ప్రతినిధి బొడ్డు వెంకట్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ నుంచి మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి జానారెడ్డి పార్టీ కండువాలను కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పబ్బు యాదగిరిగౌడ్, ఊరె వెంకన్న, వెంకటయ్య, మురళీయాదవ్, సతీష్‌గౌడ్, రవిగౌడ్, రంజాన్ తదితరులు పాల్గొన్నారు.



నాగార్జునసాగర్ : జానారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న రవీందర్‌రెడ్డి



తిరుమలగిరి : మహిళలతో కోలాటం ఆడుతున్న జైవీర్‌రెడ్డి

కేసీఆర్ పాలనలో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు



బొకమంతలపాడులో మాట్లాడుతున్న భగత్, చిత్రంలో ఎమ్మెల్సీ కోటిరెడ్డి



నిడమనూరు : ముకుందాపురంలో భగత్ ప్రచారానికి హాజరైన ప్రజలు

● నాగార్జునసాగర్ బీఆర్ఎస్ అభ్యర్థి నోముల భగత్

నిడమనూరు : కేసీఆర్ ప్రభుత్వ పాలనలో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల భగత్ యాదవ్ అన్నారు. శనివారం మండలంలోని సోమారిగూడెం, మున్నారం, వేంపాడు, బోకమంతల పాడు, ముకుందాపురం, తుమ్మడం, వల్లభాపురం, నారమ్మగూడెం, రేగులగడ్డ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ మాట్లాడారు. ఓటర్లు తిరిగి గడీల పాలనను కోరుకోవద్దన్నారు. బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి ఆదరించి ఓటు వేసి గెలిపించాలని కోరారు. కాగా నోముల భగత్ యాదవ్ తుమ్మడం గ్రామంలో మాట్లాడుతుండగా అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త మహేష్ దళిత బంధు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. దీంతో బీఆర్ఎస్ కార్యకర్తలు అడ్డుపడడంతో ఇరు వర్గాల మధ్య తోపులాట చోటు చేసుకుంది. సీఐ గాంధీ, ఎస్ఐ గోపాల్ రావు, ఏఎస్ఐ రమేష్‌లు వారిని అదుపు చేసి ఇళ్లకు పంపించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, ట్రైకార్ చైర్మన్ రాంచందర్‌నాయ్, అంజయ్య, ఎంపీపీ జయమ్మ, గురవయ్య, శ్రీను, వెంకటరమణ, జైపాల్ రెడ్డి, శంకర్, స్వాతి, అశోక్, పాల్గొన్నారు.

సతీమణి ప్రచారం

హాలియా : నాగార్జున సాగర్ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నోముల భగత్‌ను ఆదరించి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన సతీమణి నోముల భవాని కోరారు. శనివారం హాలియా పట్టణంలో 7, 8 వార్డులో ఆ పార్టీ నాయకులతో కలిసి ఆమె ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ నల్లగొండ సుధాకర్, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

నేడు వృత్తిదారుల సదస్సు

అడవిదేవులపల్లి : మండలంలోని యాద్గార్‌పల్లిలోని ఎస్ఎన్‌డీ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం 19కులాల వృత్తిదారుల సదస్సు నిర్వహిస్తున్నట్టు తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం రాష్ట్ర భూపతి వెంకటేశ్వర్లు, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సీతారాములు, చేతివృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ మురళి తెలిపారు. శనివారం మిర్యాలగూడలో సీపీఎం అభ్యర్థి జూలకంటి రంగారెడ్డికి మద్దతుగా అడవిదేవులపల్లి మండల కేంద్రంలో సబ్బండ వృత్తిదారుల ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. అనంతరం మత్స్య కార్మికుల వద్దకు వెళ్లి సీపీఎం అభ్యర్థి జూలకంటి రంగారెడ్డికి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈనెల 26న మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లిలో ఎస్ఎన్‌డీ ఫంక్షన్‌హాల్‌లో 19 కులాల వృత్తిదారుల సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని వృత్తిదారులందరూ అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకన్న, పోదిల శ్రీనివాస్, సైదులు, శంకర్‌నాయక్, సైదులు, సారమ్మ, రామాంజనేయులు, సర్వయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే పేదలకు మేలు

దేవరకొండ : కాంగ్రెస్ పార్టీతోనే పేద ప్రజలకు మేలు జరుగుతుందని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ అభ్యర్థి నేనావత్ బాలునాయక్ అన్నారు. శనివారం దేవరకొండ మండల పరిధిలోని సభావత్‌తండా, కొమ్మేపల్లి, పాత్లావత్‌తండా(పి), (టి), ఎల్లారెడ్డి బావి, ఇద్దంపల్లి గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. ఎంపీపీ జాన్‌యాదవ్, మున్సిపల్ చైర్మన్ నర్సింహ, రుక్మారెడ్డి, నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

డిండి : మండల కేంద్రంలో వివిధ పార్టీలకు చెందిన దాదాపు 20 యాదవ కుటుంబాలు కాంగ్రెస్ దేవరకొండ అభ్యర్థి బాలునాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి కాంగ్రెస్‌లోకి బాలునాయక్ ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, మండలాధ్యక్షుడు రాజేష్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న బాలునాయక్

బీజేపీకి పట్టం కట్టడం ఖాయం



మాట్లాడుతున్న దేవరకొండ బీజేపీ అభ్యర్థి కేతావత్ లాలునాయక్



వృద్ధుడిని బీజేపీకి ఓటు వేయాలని కోరుతున్న నటుడు అభినవ్ సర్దార్

పెద్దఅడిశర్లపల్లి : తెలంగాణలో ప్రజలు బీజేపీకి పట్టం కట్టడం ఖాయమని దేవరకొండ బీజేపీ అభ్యర్థి లాలునాయక్ అన్నారు. శనివారం పెద్దఅడిశర్లపల్లి మండలంలో అజ్మాపురం, ఎర్రగుంటతండా, నేనావత్‌తండా, పొగాకువారిగూడెం, రాంపురం , మునావత్‌తండా, మల్లాపురం, వద్దిపట్ల, పడమటి తండా, పలుగుతండా, చింతల్‌తండా, పుట్టంగండి, పావురాలగట్టు, పెద్దగుమ్మడం, యల్లాపురం, పెద్దగట్టు, అక్కంపల్లి, అంగడిపేట గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల ఇన్‌చార్జ్ సురేశ్, వెంకట్‌రెడ్డి, పోతెం కర్నాకర్, వెంకటయ్య, పాండునాయక్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

కొండమల్లేపల్లి : ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని బీజేపీ దేవరకొండ ఎమ్మెల్యే అభ్యర్థి లాలునాయక్ కోరారు. శనివారం కొండమల్లేపల్లి మండల పరిధిలోని పెండ్లిపాకల గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు సాంబశివగౌడ్, అంజినాయక్, జితేందర్ పాల్గొన్నారు.

లాలునాయక్‌ను గెలిపించాలి

దేవరకొండ : బీజేపీ అభ్యర్థి కేతావత్ లాలునాయక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన సోదరుడు, సినీ హీరో అభినవ్ సర్దార్ కోరారు. శనివారం లాలునాయ్‌కు మద్దతుగా ఆయన దేవరకొండలో ప్రచారం నిర్వహించారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. అనంతరం పలువురిని కలిసి బీజేపీకి ఓటు వేయాలని అభ్యర్థించారు.

ప్రజల మనిషిగా గుర్తించి అసెంబ్లీకి పంపండి

మిర్యాలగూడ: ప్రజల మనిషిగా తనను గుర్తించి అసెంబ్లీకి పంపాలని మిర్యాలగూడ సీపీఎం అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి అన్నారు. శనివారం మిర్యాలగూడ మండలంలోని గుగులోతుతండా, మైసమ్మకుంట, వాటర్‌ట్యాంక్ తండా, చిల్లాపురం, కుంటకిందతండా, ఐలాపురం, వెంకటాద్రిపాలెం, వెంకటాద్రిపాలెం, లావూడి తండా తదితర గ్రామాల్లో ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బీకార్ మల్లేశ్, బాబునాయక్, వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రవినాయక్, మంగారెడ్డి పాల్గొన్నారు.

రంగారెడ్డిని గెలిపించాలి

జూలకంటి రంగారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సీహెచ్. లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. శనివారం దామరచర్ల మండల కేంద్రంలో యాదవ బజారులో సీపీఎం నాయకులు ఎన్నికల ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు దయానంద్, పాక గోపి, బీఎస్పీ మండల అధ్యక్షుడు బైరం సైదులు, నాయకులు బాలకృష్ణ, సైదులు, నవీన్, విద్యాసాగర్, స్వాతి, సుప్రియ పాల్గొన్నారు.



జూలకంటి రంగారెడ్డిని పూలమాలతో సత్కరిస్తున్న మహిళలు

బీఆర్ఎస్ అధికారంలోకి వస్తేనే అందరికి భరోసా

పెద్దఅడిశర్లపల్లి : బీఆర్ఎస్ అధికారంలోకి వస్తేనే అందరికి భరోసా ఉంటుందని దేవరకొండ ఆ పార్టీ అభ్యర్థి రవీంద్రకుమార్ అన్నారు. శనివారం పెద్దఅడిశర్లపల్లి మండలంలోని బాలాజీనగర్, మునావత్‌తండా, దుగ్యాల, తిరుమలగిరి, మేడారం, రంగారెడ్డిగూడెం, అక్కంపల్లి, అంగడిపేట, పీఏపల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న బీఆర్ఎస్‌కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతాపరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వల్లపురెడ్డి, ముచ్చర్ల ఏడుకొండల్ యాదవ్, లచ్చిరెడ్డి, బన్సీలాల్, శివాజీనాయక్, అరుణాప్రభాకర్‌రెడ్డి, శ్రీరాములు, శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

Format C-1

(for candidate to publish in Newspapers, TV)

DECLARATION ABOUT CRIMINAL CASES

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble supreme Court in WP (Civil) No: 536 of 2011 (Pubic Interest Foundation & Ors Vs Union of India & Anr)

Name and address of Candidate : **BALU NAIK NENAVATH, S/o. Laskaru, Age : 51 years, Occupation: Business and Agriculture, R/o. H.No: 4-31, Suryathanda Village of Devarakonda Mandal, Nalgonda District.**

Name of the Political Party : **INDIAN NATIONAL CONGRESS (INC)**

Name of the Election : **LEGISLATIVE ASSEMBLY ELECTIONS OF TELANGANA STATE 2023.**

Name of the Constituency : **86- DEVARAKONDA (ST)**

I, Balu Naik Nenavath a candidate for the above mentioned election; declare for Public Information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

Sl. No	Name of Court	Case No. and dated	Status of Case (s)	Section (s) of Acts concerned and brief description of offence(s)
1.	Hon'ble Additional JFCM Court Devarakonda.	C.C. No. 326 of 2023 FIR No. 47 of 2023 of Devarakonda Police station.	For Appearance	Case under sections 143, 341, 34 IPC On. 15.02.2023 at about 16.15 hours some Congress party leaders under the leadership of Balu Naik Nenavath formed an unlawful assembly and staged Dharna in front of DSP Office Devarakonda without maintaining social distance and not wearing masks and likely to spread infection of decease. As such case was registered.
2.	Not Applicable.	FIR. No.104 of 2021 of Gurrampode Police station, Gurrampode Mandal, Nalgonda District.	Case is under investigation	Under section 269, 188 IPC and Section 57 of Disaster Management Act -2005. On 11.04.2021 at 12.10 hours one Gattupally Manipal Reddy and BaluNaik along with all congress party activists attended Nagarjuna Sagar by elections campaign program in Covid-19 Pandemic situation by knowing Pandemic rules. As such this case was registered.
3.	- NIL -	- NIL -	- NIL -	- NIL -

(B) Details about cases of conviction for criminal offences

Sl. No	Name of Court & date(s) of order(s)	Description of offence (s) & punishment imposed	Maximum Punishment Imposed
1.	Not Applicable	Not Applicable	Not Applicable
2.	Not Applicable	Not Applicable	Not Applicable
3.	Not Applicable	Not Applicable	Not Applicable

● In the case of election to Council of States of Election to Legislatives Council by MLAs, mention the election concerned in place of name of constituency.

Sd/- BALU NAIK NENAVATH
86 - Devarakonda (ST)